క్లుప్తంగా

దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి: గాంధీనగర్‌కు చెందిన బత్తుల కిరణ్ దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహాలు ఆయనను ఘనంగా సన్మానించారు. డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేష్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, రహమాన్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, నగేష్, మోహన్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠానరేష్, పున్న సత్య నారాయణ, జీవైగిరి, ఎస్‌టీ ప్రేమ్, హన్మంతు, జహంగీర్ తదితరులున్నారు.

రేలంగికి ఆత్మీయ సత్కారం



సన్మానిస్తున్న వంశీ రామరాజు, త్రినాథరావు, శారదలు

చిక్కడపల్లి: ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. శారద మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగాన సభలో నిర్వహించిన 'అదిగదిగో యమునా తీరం' తెలుగు హిందీ సినీ సంగీత విభావరి సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ఆయనను సన్మానించి ఉత్తమ సందేశాత్మక సినిమాలు తీయడంతో పాటు హాస్యం మిళితమై ఉండే సినిమాలు తీయడంలో నరసింహారావు దిట్ట అని కొనియాడారు. సమాజానికి సందేశాన్నిచ్చే సినిమాలు రావాలని ఆకాంక్షించారు. నిర్వాహకురాలు, గాయని శారద, ఎస్‌బీఐ మాజీ ఏజీఎం త్రినాథరావు, శ్రీరామ సంస్థ చంద్రశేఖర్, గాయని రేణుకారమేష్ తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 'తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్' నూతన కమిటీని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా కె.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా మోత్కూరి నరహరి, ఆంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా సీతారాం, ఎస్.సోమయ్య, కార్యదర్శులుగా కె.రాంమోహన్, అశోక్‌లతో పాటు 62 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రేపు న్యూ రామాలయంలో ప్రత్యేక పూజలు

నల్లకుంట: మాస శివరాత్రి సందర్భంగా ఈనెల 18న న్యూ నల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ ఈవో కె. జయంతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర ఆలయంలో శివుడికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. పూజలో పాల్గొనాలనుకునే భక్తులు ఆలయ అర్చక స్వామిని సంప్రదించాలని కోరారు. దైవ దర్శనానికి విచ్చేసే భక్తులు విధిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు.

గొప్ప సంఘసంస్కర్త కందుకూరు వీరేశలింగం

లిబర్టీ: నవ సమాజానికి బాటలు వేసిన గొప్ప సంఘ సంస్కర్త రచయిత కందుకూరు వీరేశలింగం అని ఆదిలీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు ఎస్.ఆదినారాయణ అన్నారు. తొలి తెలుగు నాటకకర్తగా ఆయన పేరు పొందారని గుర్తు చేశారు. కందుకూరు వీరేశలింగం జయంతి పురస్కరించుకొని ఆదివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ... సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగుజాతి నవయుగ వైతాళికుడిగా పేరు పొందారన్నారు. స్త్రీ విద్య కోసం ఉద్యమించి ప్రచారం చేయడమే కాక బాలికలకు పాఠశాలను ప్రారంభించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అప్పటి సమాజంలో బాల్య వివాహాలు సతీసహగమనం లాంటి ఆచారాలను రూపుమాపేందుకు కృషి చేశారని తెలిపారు. ఆచారాలకు వ్యతిరేకంగా మూఢ ఆచారాలు సమాజంలో నెలకొన్న రుగ్మతులకు వ్యతిరేకంగా నడుంబిగించి పోరాటం చేశారని తెలిపారు. సమాజంలో అనేక సమస్యలతో సతమతమవుతూ అణిచివేత గురవుతున్న మహిళల అభ్యున్నతి కోసం శ్రమించారని స్పష్టం చేశారు. సమావేశంలో లీలావతి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

డీఎస్సీ–2008 అభ్యర్థుల నిరసన ర్యాలీ



ధర్నా చౌక్ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కవాడిగూడ: డీఎస్సీ 2008లో నష్టపోయిన 33 జిల్లాల అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఈడీ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌరస్తా నుంచి మెరిట్ విద్యార్థులు ప్లకార్డులతో లోయర్ ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా బీఈడీ మెరిట్ విద్యార్థులకు పోస్టులు ఇవ్వాలని అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రవి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫరీద్‌లు మాట్లాడుతూ.. 2009 నుంచి 2022 వరకు దాదాపు 14 ఏళ్ల పోరాటం చేసినప్పటికీ డీఎస్సీ 2008లో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ బద్ధంగా పరిపాలిస్తున్న పాలకులు మాత్రం డీఎస్సీ–2008 అభ్యర్థుల పట్ల వివక్ష తగదని పేర్కొన్నారు.
- సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలకు చివరకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, కోశాధికారి భాస్కర్, యాదయ్య, సహాయ కార్యదర్శులు జైపాల్‌రెడ్డి, మాలద్‌రెడ్డి తదితరులున్నారు.



లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

బౌద్ధంలో మానవవాదం



మాట్లాడుతున్న మానవ వికాస వేదిక అధ్యక్షులు సాంబశివరావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బౌద్ధంలో మానవవాదం ఉంటుందని గుర్తు చేసిన మహామనిషి అంబేడ్కర్ అని మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు సాంబశివరావు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే, బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతం విషయంలో ఆయన స్పష్టమైన వైఖరితో ఉండేవారని మతం కోసం మనిషి ఉండకూడదని చెప్పేవారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత ఏకైక లక్ష్యం కుల నిర్మూలన అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమన్యాయాన్ని ఇస్తుంటే మతం వీటన్నిటికీ వ్యతిరేకమన్నారు. కుల నిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షురాలు గుత్తా జోష్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు సీఎల్ఎన్ గాంధీ, లక్ష్మీనాగేశ్వర్, సంఘం అధ్యక్షుడు ఎం.డీ.వాహిద్, ప్రధాన కార్యదర్శి బీ.ఎల్.కృష్ణచంద్, కార్యనిర్వాహక కార్యదర్శి బిబిషా తదితరులున్నారు.

సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభల సావనీర్ ఆవిష్కరణ



మహాసభల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర మహాసభల సావనీర్‌ను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కోశాధికారి వంగూరి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ.. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. గతంలో తాము చేసిన పోరాటాలతో పాటు ప్రముఖుల వ్యాసాలను పొందుపరచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కార్మిక వర్గం హక్కుల సాధనకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఎస్.వీరయ్య, వెంకటేష్, విజయలక్ష్మి, బీ.ఎస్.రావు, రమా, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18 న నిరుద్యోగుల నిరసన సభ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నరసయ్య

ముషీరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఇందిరాపార్కు వద్ద 'నిరుద్యోగుల గోస' పేరుతో నిరసన సభను నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పరశురామ్ ప్రకటించారు. విద్యానగర్‌లోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

- 1400 మంది విద్యార్థుల బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న రాష్ట్రం నేడు కుటుంబ పాలనతో కాలం వెల్లదీసే పరిస్థితి వచ్చిందన్నారు.
- పేపర్ లీకేజీ వ్యవహారం ఇద్దరు ఉద్యోగుల మీద నెట్టేసి అసలు దోషులు బయటకు రాకుండా తొక్కిపెడుతూ.. మభ్యపెడుతున్న ప్రభుత్వ తీరును ఎండగట్టే ఈ నిరసన సభను విజయవంతం చేయాలని కోరారు.
- పేపర్ లీకేజీతో నష్టపోయిన నిరుద్యోగులకు ప్రతి నెల రూ.50 వేలకు పైగా నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును మొత్తం ప్రక్షాళన చేసి ఉన్న సభ్యులను మొత్తం తొలగించాలని డిమాండ్ చేశారు.
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీసుకొచ్చి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, సురేష్, నాయకులు రియాజ్, గణేష్, నాగరాజు, నర్సింహ్మారెడ్డి తదితరులున్నారు.

చిక్కడపల్లి: నిరుద్యోగుల కోసం అఖిలపక్షం భరోసా పేరుతో ఈనెల 18న ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న దీక్షకు చిక్కడపల్లి ప్రాంతంలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరసయ్య విజ్ఞప్తి చేశారు.తెలంగాణ జనసమితి ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి, గాంధీనగర్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాలలోని కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, స్టడీహాళ్లలో నిరసన దీక్ష కరపత్రాలను పంపిణీ చేశారు. రవీందర్‌యాదవ్, అజయ్‌గౌడ్, వెంకటయ్య, జైపాల్‌రెడ్డి, రామచందర్, శివ, సురేష్, మహేష్ తదితరులున్నారు.

బీసీ చేతి వృత్తుల వారికి సబ్సిడీ రుణాలివ్వాలి



బీసీ మహాసభ సమావేశంలో రాజేందర్ పటేల్‌గౌడ్

కాచిగూడ: బీసీ చేతి వృత్తుల వారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ అన్నారు. ఆదివారం కాచిగూడలోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామికీకరణతో బీసీ కుల వృత్తులు దెబ్బతిని లక్షలాది మంది ఉపాధిని కోల్పోయి రోడ్డు మీదకు వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారికి మొదటి విడతగా ఒక్కో జిల్లా నుంచి 5వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున సబ్సిడీ రుణాలను ఇవ్వాలని కోరారు. దీనికి ప్రభుత్వం రూ.1550 కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పల్లె, పట్టణాల్లో బీసీ చేతి వృత్తుల వారు ఉపాధి కరువై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ మహాసభ నేతలు సాంబశివగౌడ్, కృష్ణ, ధరణీధర్ యాదవ్, నల్లెల కిషోర్, డాక్టర్ ప్రశాంత్ నిమ్కర్, ప్రదీప్‌గౌడ్ తదితరులున్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు

చిక్కడపల్లి: మాదక ద్రవ్యాల జోలికి ఎవ్వరూ.. వెళ్లకూడదని 'ఇండియా అగెనెస్ట్ డ్రగ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ' కన్వీనర్ శ్రీనివాసమూర్తి సూచించారు. ఆదివారం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ ఆర్సీరెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ నుంచి ఆంధ్రా కేఫ్ వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిస కావొద్దన్నారు. మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే అనర్థాలను ర్యాలీలో ప్రజలకు వివరించారు. వాటికి దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాఘవేంద్రగౌడ్, వెంకటరమణ, శ్రీనివాస్‌గౌడ్, అంజమ్మ, గీతిక, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ ప్రదానం



నర్సింహారావు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులో ఎస్.నర్సింహారావుకు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. సీబీఐటీ అధ్యాపకులు ప్రొ.చిన రాము పర్యవేక్షణలో డాటా ప్రొడక్షన్ ఆఫ్ లైనర్ అండ్ నాన్‌లైనర్ టైమ్ సిరీస్ డాటా యుసింగ్ ఎన్‌సింబల్ లర్నింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వరంగల్‌కు చెందిన నర్సింహారావు తెలంగాణ మహిళ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

హనుమ సందేశం హరికథా గానం



హరికథా గానం చేస్తున్న బుర్రా పద్మనాభ శర్మ భాగవతార్

నల్లకుంట: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాస, హరికథా కేసరి దివంగత నేతి లక్ష్మీనారాయణ భగవతుల శిష్య బృందం సంయుక్తాధ్వర్యంలో నల్లకుంట శంకరమఠం ప్రాంగణంలో నిర్వహిస్తున్న సంస్మరణ పూర్వక హరికథాగాన మహోత్సవాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం సాయంత్రం బుర్రా పద్మనాభ శర్మ భాగవతుల హనుమ సందేశం హరికథాగానంతో ఆహుతులను ఆకట్టుకున్నారు. దీనికి డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి వయోలిన్‌పై, కావవరపు సుబ్బారావు మృదంగంపై వాద్య సహకారం అందించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎంవీఎస్ ప్రసాద్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల నారాయణ దాస గంటి పావిత్రీదేవి హాజరై.. బందారు నాగలక్ష్మి భాగవతారిణిని సన్మానించారు.

ఆత్మవిశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్ దోహదం



కాచిగూడ: శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందడానికి మార్షల్ ఆర్ట్స్ విద్య దోహదపడుతుందని సామురాయ్ ప్రొఫెషనల్ కరాటే డైరెక్టర్ సెన్‌సాయి సిద్ధార్థ్ షా అన్నారు. ఆదివారం నారాయణగూడలో జరిగిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలంటే కరాటేలో వారిని ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే కరాటే విద్యలో శిక్షణ ఇప్పిస్తే భవిష్యత్తులో క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. సీనియర్ గ్రాండ్ మాస్టర్స్ జి.నవీన్, బి.నాగరాజు తదితరులున్నారు.

సర్టిఫికెట్ల ప్రదానం

కాచిగూడ: జీవీఆర్ కరాటే అకాడమీలో ఆదివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ఉత్తీర్ణులైన 54 మంది విద్యార్థులకు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ అశోక్‌కుమార్ కరాటే కలర్ బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కాచిగూడ అకాడమీలోఆయన మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడానికి వయస్సుతో నిమిత్తం లేదని అందరూ.. ఆరోగ్యం, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని సూచించారు. వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ కరుణాకర్, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, కరీం, శ్యామ్‌కుమార్, సర్వర్, మహేందర్, అమృతరెడ్డి, జానకీ, యోగిని, నందిని తదితరులున్నారు.

నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద రంధ్రం



హెచ్చరిక బోర్డుతో డీవైఎఫ్ఐ నేత జావీద్

కాచిగూడ: నారాయణగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డుపై రంధ్రం ఏర్పడి వారం రోజులు అవుతున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు, పాదచారులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంత పెద్దగా మారి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకు వస్తుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. దీనిని గమనించిన డీవైఎఫ్ఐ హైదరాబాద్ నగర కార్యదర్శి జావీద్ ఆదివారం గుంత వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం జరగక ముందే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజలు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

రైల్వే ప్లాట్‌ఫామ్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: ఉందానగర్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి (45) మరణించిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వీఎల్ చారి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్‌పై గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

లాలాపేట: శ్రీపురి కాలనీలో నెలకొన్న సమస్యలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన తార్నాక డివిజన్ లాలాపేట శ్రీపురి కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. స్థానికంగా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం సంక్షేమ సంఘం నాయకులు చంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివరామరెడ్డి, వీరభద్రరావు,వెంకటస్వామి, రఘు,యాదగిరి, రాము పాల్గొన్నారు.

మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



గోల్నాకలో రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ: దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం ఆయన కవాడిగూడ డివిజన్‌లోని ఆలంగిరి మసీద్‌లో కవాడిగూడ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జమాలుద్దీన్‌అహ్మద్‌ల ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహలతో కలిసి రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని పండుగలను ఎంతో గొప్పగా నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ అన్సారీ, మహ్మద్ జమాలుద్దీన్ అహ్మద్, ఇస్మాయిల్, మాజీ అధ్యక్షుడు రాంచందర్, వెంకటేష్, పరిమళ్‌కుమార్, హనుమాన్ దేవాలయ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్‌గౌడ్, మహేష్, సురేందర్‌గౌడ్, శ్రీహరి, ప్రభాకర్, దిలీప్‌యాదవ్ తదితరులున్నారు.

రంజాన్ కానుకల పంపిణీ..

అంబర్‌పేట: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని అశోక్‌నగర్ ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన ముస్లింలందరికీ ప్రభుత్వం తరఫున రంజాన్ కానుకలను అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మసీద్ కమిటీ పెద్దలు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో..

- అంబర్‌పేట డివిజన్‌లో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ అర్హులైన ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు. డివిజన్‌లో మసీదు కమిటీ పెద్దలతో సమన్వయం చేస్తూ.. రంజాన్ కానుకలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మసీదు కమిటీ ప్రతినిధులతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులున్నారు.

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ హరినగర్ మదీనా మసీద్‌లో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. ఈ విందులో మత పెద్దలు, స్థానిక ముస్లింలతో పాటు ముఖ్య అతిథిగా ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎస్సై సురేందర్, రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రావులపాటి మోజెస్ తదితరులు హాజరయ్యారు.



ఎస్సై సురేందర్, రావులపాటి మోజెస్

నిరుపేద ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ

కాచిగూడ: నిరుపేద ముస్లింలకు పవిత్ర రంజాన్ సందర్భంగా నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పంపిణీ చేశారు. ఆదివారం కాచిగూడ, అంజుమన్‌బాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉన్న దాంట్లో ప్రతి ఒక్కరూ పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.



సరుకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

రంజాన్‌ను సామరస్యంతో నిర్వహించుకోవాలి..

చిక్కడపల్లి: రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సామరస్యంతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ సబర్మతినగర్‌లో సుభాని మసీద్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రంజాన్ కిట్లను పేద ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ యువ నాయకులు ఎ.వినయ్‌కుమార్, ముఠాజైసింహ, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేష్, రత్నసాయి చంద్, వీఎస్టీరాజు, మహమూద్, ఎం.ఉమేష్, నర్సింహ, సాయికుమార్, రహమత్ అలి, లక్ష్మణ్ యాదవ్, సత్యం, ఆనంద్‌రావు, సురేష్, రవీందర్, ప్రశాంత్, రాకేష్, ముఠానరేష్, గడ్డమీదిశ్రీను, శ్రీధర్ జీవైగిరి తదితరులున్నారు.



ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్‌లు